క్లుప్తంగా

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న నాయకులు

నేలకొండపల్లి: ఇటీవల పలువురు మృతి చెందగా బాధిత కుటుంబాలకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించిన ఆర్థికసాయాన్ని సోమవారం నాయకులు అందించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో 13 మంది ఇటీవల మృతి చెందగా ఒక్కో బాధిత కుటుంబానికి రూ.10 వేల చొప్పున నగదు అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నాయకులు కొడాలి గోవిందరావు, భద్రయ్య, మాజీ సర్పంచ్‌లు వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, పెంటమళ్ల పుల్లమ్మ, యం.వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, లక్కం ఏడుకొండలు, కడియాల నరేష్, పాకనాటి కన్నారెడ్డి, కొమ్మినేని శ్రీదేవి, పుష్పావతి, ఆనం వెంకటరెడ్డి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్స్ మెడికల్ అకాడమీకి ర్యాంక్‌లు



రిషికాశర్మ



ప్రియాంక

ఖమ్మం సహకారనగర్: ఖమ్మంలోని డాక్టర్స్ మెడికల్ అకాడమీ విద్యార్థులు ఎప్‌సెట్‌లో అత్యుత్తమ ర్యాంకులు సాధించారని యాజమాన్యం రాయల సతీష్‌బాబు, ఈగా భరణి కుమార్ వెల్లడించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను సోమవారం అభినందించాక వారు మాట్లాడారు. తమ విద్యార్థి రిషికాశర్మకు రాష్ట్రస్థాయిలో 49వ ర్యాంక్, బి.ప్రియాంక 98వ ర్యాంక్ సాధించారన్నారు. అలాగే, ఏ.తరుణ్ 229, ఏ.వర్ష 256, ఏ.ఇందు 303, సీహెచ్.క్షేత్ర 323, ఏ.సమీర 385, జె.శాలిని 449, టి.వైష్ణవి 488, టి.నాగచరిత 505, జి.రిత్విక 699, బి.అక్షయ 758, ఎస్‌కే.సమీర 1,082, పి.హిమబిందు 1,091, ఎస్.వీన 1,162, హెచ్.సాయికీర్తన 1,445, బి.లోహిత 1897, టి.సత్య ఉమానాయుడు 2,001, హుమామా 2,040, బి.మేఘన 2,077, పి.హారిష 2,123, వి.లక్ష్మీ సావర్ని 2,332, బి.భావన 2389, ఆర్.అఖిల 2,392, బి.లాస్య శ్రీ 2475, జి.రమ్య 2,960, జి.చరణ్‌దేశ్ 3,082, జి.అనిల్ 3113, ఎస్.మహేష్‌కుమార్ 3180, జె.సాయినేహా 3,250, రుత్విక 3,614, ఎల్.అక్షయ చౌహాన్ 3,755, బి.వాణి 3,961, జి.చందన 4,558ర్యాంకులు సాధించారని తెలిపారు.

సన్మానం

ఖమ్మం మామిళ్లగూడెం: ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా ఖమ్మం వచ్చిన టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంను తెలంగాణ ఉద్యమకారులు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కేవీ.కృష్ణారావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలయ్యే విధంగా చూడాలన్నారు. సంఘం జిల్లా అధ్యక్షులు పసుపులేటి నాసరయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు రెడ్డిబోయిన వరలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి రాచమల్ల ఉమా, స్వరూప, ధనలక్ష్మి, అనంతలక్ష్మి, పద్మ ఉన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	హిట్: ది థర్డ్ కేస్
వినోద	#సింగిల్, రెట్రో, జింఖానా
సాయిరాం	జగదేకవీరుడు అతిలోక సుందరి, తండర్‌బోల్ట్స్
ఆదిత్య	శుభం, అర్జున్ S/o వైజయంతి
శ్రీనివాస	దేశముదురు, తుడారమ్

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	20	బచ్చలికూర	4
వంకాయ	26		20
బెండకాయ	26	పాలకూర	4
పచ్చిమిర్చి	40		20
కాకర	30	చుక్కకూర	3
బీర	56		20
దొండ	30	తోటకూర	4
పొట్లకాయ	40		20
చిక్కుడు	96	గోంగూర	4
గోరుచిక్కుడు	50		20
క్యాబేజీ	20	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	40		20
ఆలుగడ్డ	28	కొత్తిమీర	1
చామగడ్డ	40		30
క్యారెట్	34	పుదీన	1
క్యాప్సికం	60		20
బీట్‌రూట్	36	-ఖమ్మం వ్యవసాయం	

రోడ్లపైనే పార్కింగ్..

ఆర్‌టీఓ కార్యాలయం వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్య

- విచ్చలవిడిగా వాహనాల నిలిపివేత
- కన్నెత్తి చూడని ట్రాఫిక్ పోలీసులు



ఆర్‌టీఓ కార్యాలయ రహదారిపై ట్రాఫిక్ జామ్

ఖమ్మంక్రైం: గత కొన్నేళ్లుగా ఖమ్మంలోని రవాణాశాఖ కార్యాలయం ఉన్న కాలనీలో ట్రాఫిక్ సమస్య వేధిస్తోంది. ఉదయం 9–30 నుంచి మధ్యాహ్నం 3 వరకు ఈ సమస్య కారణంగా కాలనీలో రాకపోకలు సాగించే ఇతర వాహనదారులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. రవాణా శాఖ కార్యాలయం ముందు నుంచి సమీపంలోని బైపాస్‌రోడ్డులోని సిగ్నల్ పాయింట్ వరకు అదే సమస్య ఎదురవుతోంది.

ఎక్కడికక్కడే నిలిచిపోవాల్సిందే...

రవాణాశాఖా కార్యాలయంలో ఒక్క సెలవు దినాల్లో తప్ప నిత్యం వాహనదారులు సేవలు పొందుతూనే ఉంటారు. దీంతో ద్విచక్రవాహనాల నుంచి పెద్ద పెద్ద లారీల వరకు రిజిస్ట్రేషన్‌ల కోసమై వస్తూంటాయి. కార్యాలయం ముందు రోడ్డు నుంచి గట్టయ్య సెంటర్ వరకు, బైపాస్ రోడ్డు వైపు నుంచి గట్టయ్య సెంటర్ వరకు నిత్యం వందలాది వాహనాలు వస్తూపోతూ ఉంటాయి. రవాణా శాఖా కార్యాలయంలో సేవలు ఉదయం 10 ప్రారంభమై మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగుతాయి. దీంతో ఆ సమయంలో కార్యాలయంలోకి వచ్చేవాహనాలతోపాటు రోడ్డుపై బైపాస్, గట్టయ్య సెంటర్‌కు వచ్చే వాహనాలతో ట్రాఫిక్ అంతా ఎక్కడిక్కడే నిలిచిపోతూ ఉంటుంది.

ఏజెంట్ల కార్యాలయాల వద్ద..

వాహనదారులు సేవలు పొందటానికి ఆ ప్రాంతంలో ఉన్న ఏజెంట్ల కార్యాలయాలకు వస్తుంటారు. తమ వాహనాలను వారు రోడ్డుపై అడ్డంగా పెట్టి తమ పని చూసుకుని వచ్చేవరకు అక్కడే ఉంచుతారు. అయితే అసలే ఇరుకు రోడ్డు కావడంతో కార్యాలయానికి వచ్చే పోయే వాహనాలు. రోడ్డుపై వెళ్లే వాహనాలు నిలిచిపోతుంటాయి.

ఎవరూ పట్టించుకోరా?

నిత్యం రవాణాశాఖా కార్యాలయం ముందు ట్రాఫిక్ సమస్య ఉన్నా కూడా ట్రాఫిక్ పోలీసులు కనీసం కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ ప్రాంతంలో ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేసి రవాణా శాఖ ఉద్యోగుల సమన్వయంతో వ్యవహరించే అవకాశముంది. తద్వారా ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టొచ్చని తెలిసినా వాహనదారులు, ప్రజల ఇక్కట్లను పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.



ఏజెంట్ల దుకాణాల ఎదుట వాహనాలు..

నిరంతరాయంగా సంక్షేమ పథకాలు

- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ధాన్యం కొనుగోలు కేంద్రంలో పరిశీలిస్తున్న మంత్రి పొంగులేటి

తిరుమలాయపాలెం/కూసుమంచి: రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా సంక్షేమ పథకాలను నిరంతరం కొనసాగిస్తున్నామని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తిరుమలాయపాలెం, కూసుమంచిలో సోమవారం ఆయన కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్‌ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశాక మాట్లాడారు. పేదలకు రేషన్ షాప్‌ల ద్వారా సన్నబియ్యం ఇస్తుండగా, దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. అర్హులందరికీ ఈనెల చివరి నాటికి రేషన్‌కార్డులు వస్తాయన్నారు. కాగా, యువతకు ఉపాధి కోసం రూ.9 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ఏర్పాటుచేశామని తెలిపారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెంలో సీపీఎం నాయకులు మండల కేంద్రంలో టాయిలెట్లు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుతో వినతిపత్రం ఇవ్వగా, గోపాయిగూడెం, మేడిదపల్లి, తిమ్మక్కపేట, ఎర్రగడ్డల్లో అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత దమ్మాయిగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మంత్రికి మిల్లర్ల తీరుపై ఫిర్యాదు చేయడంతో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి ఫోన్‌లో సూచనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఐడీసీ, గిడ్డంగుల సంస్థల చైర్మన్లు మువ్వా విజయ్‌బాబు, రాయల నాగేశ్వరరావు ఆర్డీఓ నర్సింహారావు, డీఏఓ ధనసిరి పుల్లయ్య, పాలేరు ప్రత్యేకాధికారి రమేష్, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ డీఏ సరిత, పీఆర్ డీఈ వేణుగోపాల్, తహసీల్దార్లు సుధీర్, కరుణశ్రీ, ఎంపీడీఓ సిలార్‌సాహెబ్‌తో పాటురామసహాయం నరేష్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి బెల్లం శ్రీనివాస్, మంగీలాల్, అశోక్, స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

కామేపల్లి: ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున, ఎండబారిన పడకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కామేపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శిరీష అన్నారు. ఈ మేరకు సోమవారం పీహెచ్‌సీలో ఆమె మాట్లాడారు.. ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో పగటిపూట అత్యవసర సమయంలో మాత్రమే బయటకు రావాలన్నారు. ఒకవేళ బయటకు వస్తే ఎండ వేడికి తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

నమూనా ఇంటి పనులు ప్రారంభం

సాక్షి ఎఫెక్ట్..



పనులు చేపడుతున్న దృశ్యం

నేలకొండపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో ఆగిన ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణ ఎట్టకేలకు ప్రారంభించారు. ఈ మేరకు 'సాక్షి'లో శనివారం ప్రచురితమైన నత్తనడకన ఇందిరమ్మ నమూనా ఇల్లు అనే కథానానికి స్పందించిన స్పందించిన అధికార యంత్రాంగం పనులను సోమవారం ప్రారంభించారు. పనులు పడకేయటంపై జిల్లా అధికారులు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. దీంతో పంచాయత్‌రాజ్ ఏఈ ప్రసాద్ దగ్గర ఉండి పనులు చేపట్టారు. పనులు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఏఈ తెలిపారు.

డ్రెయినేజీ సమస్య పరిష్కరించాలని ఆందోళన



ఆందోళన చేపడుతున్న ప్రజలు

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలో 25, 26వ డివిజన్ రహదారి మధ్యలో ఉన్న అండర్ గ్రౌండ్ కాల్వ డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని రెండు డివిజన్ల ప్రజలు సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వానాకాలం వస్తే చిన్నపాటి వర్షానికి మోకాలు లోతు నీరు వచ్చి చుట్టుపక్కల షాపులతోపాటు ఇళ్లల్లోకి వాననీరు చేరి వాహనాలు కొట్టుకుపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చాలా మార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేసినా సమస్య పరిష్కారం కావట్లేదన్నారు. పాత కాల్వను మూసివేయడం వలన ఈ పరిస్థితి వచ్చిందని, పాత కాల్వను తెరిపించి పట్టణ సుందరీకరణలో 25, 26 డివిజన్లను కూడా భాగం చేయాలని కోరారు. ఆందోళన విషయం తెలుసుకున్న కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులతో మాట్లాడి వినతి పత్రాన్ని అందజేసి సమస్యను పరిష్కరించాలని కోరారు.

200 రోజులు 'ఉపాధి' కల్పించాలి



నినాదాలు చేస్తున్న నాయకులు, కూలీలు

రఘునాథపాలెం: వ్యవసాయ కూలీలకు ఏడాదికి 200 రోజులు ఉపాధి కల్పించి, రోజువారీ రూ.600 చొప్పున కూలి చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని గణేశ్వరం గ్రామంలో ఉపాధి హామీ పనులను సీపీఎం ప్రతినిధి బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడిన నవీన్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకానికి తగిన నిధులు మంజూరు చేయకపోవడంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. కూలీలకు పని చేసిన రోజుకు పేస్లిప్పులు ఇవ్వడం లేదని, దీంతో వారి సంపాదనపై స్పష్టత లేకుండా పోతున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం గత బడ్జెట్‌లో ఉపాధి పథకానికి నిధులు తగ్గించడం ద్వారా కార్మికుల హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. మండల కమిటీ సభ్యులు వల్లూరు శ్రీనివాసరావు, కన్నెగంటి తిరపయ్య, పఠాన్ రహీం ఖాన్, గూగులోత్ కుమార్, కూచిపూడి నరేష్, మంగ, నార్లపురం దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్లు మంజూరు చేయాలి



మాట్లాడుతున్న జానీమియా

ఖమ్మం మామిళ్లగూడెం: అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సీపీఐ నగర కార్యదర్శి షేక్.జానీమియా డిమాండ్ చేశారు. సోమవారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్‌లో నూనె శశిధర్ అధ్యక్షతన జరిగిన పార్టీ నగర విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏదో లెక్కలు వేస్తూ తమ పార్టీలో పనిచేసే క్యాడర్‌కే ఇస్తామంటూ క్షేత్ర స్థాయి నాయకులు ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ బీజీ.క్లెమెంట్, నగర సహాయ కార్యదర్శి పగడాల మల్లేష్, జిల్లా సమితి సభ్యులు గాదె లక్ష్మీనారాయణ, సైదా, వరద నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి



శిక్షణకు హాజరైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

కూసుమంచి: విద్యార్థుల కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ రాయల వీరస్వామి అన్నారు. సోమవారం కూసుమంచిలోని ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ శిబిరంలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులతో పాటు డ్రాయింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, యోగా, ఆటల్లో శిక్షణ అందించటం జరుగుతుందన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో 6 నుండి 9వరకు చదివే విద్యార్థులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దరఖాస్తుదారుల అవస్థలు

కేఎంసీ సమాచారం

- పథకాల కోసం కేఎంసీలో క్యూ
- కంప్యూటర్ మానిటర్ లేదని సమాధానం
- సిబ్బంది తీరుతో అసహనం



కేఎంసీలో క్యూ కట్టిన ప్రజాపాలన దరఖాస్తుదారులు

ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీలో ప్రజాపాలన దరఖాస్తుదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ పథకాల కోసం దరఖాస్తు చేసుకుని అవి వర్తించకపోవడంతో కేఎంసీ కార్యాలయంకు క్యూ కడుతున్నారు. ఈ మేరకు సోమవారం పదుల సంఖ్యలో దరఖాస్తుదారులు కేఎంసీ కార్యాలయంకు చేరుకుని సిబ్బంది కోసం ఉదయం 9.30 గంటల నుంచే కార్యాలయంకు చేరుకుని క్యూ కట్టారు.

మానిటర్ లేదని..

ఉదయం 10.30 గంటల తర్వాత కార్యాలయానికి వచ్చిన సంబంధిత సిబ్బంది తనకు కంప్యూటర్ లేదని తెలపడంతో ఎండలో కార్యాలయంకు వచ్చి క్యూలో నిలుచున్న దరఖాస్తుదారులు సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. కంప్యూటర్‌కు సంబంధించిన మానిటర్ లేదని, ఏమి చేయలేమని కంప్యూటర్ ఆపరేటర్ తెలపగా ఇంత పెద్ద కార్యాలయంలో ఒక మానిటర్‌ను అధికారులు ఏర్పాటు చేయలేకపోయారా అని దరఖాస్తు దారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాపాలన కంప్యూటర్ ఆపరేటర్ వద్ద ఉన్న కంప్యూటర్‌కు మానిటర్ లేదనే విషయం తెలుసుకున్న అధికారులు సదరు ఆపరేటర్‌కు మానిటర్ తెచ్చుకోవాలని సూచించారు. గంటల తరబడి క్యూలైన్‌లో నిలుచున్న దరఖాస్తుదారులు అధికారులు, సిబ్బంది తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రజాపాలన హెల్ప్ డెస్క్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని అక్కడికి వచ్చిన వారు కోరుతున్నారు. ఇక పెన్షన్ గది వద్ద ప్రజాపాలన కంప్యూటర్ ఆపరేటర్‌ను ఏర్పాటు చేయడంతో అటు పెన్షన్‌దారులు, ఇటు ప్రజాపాలన దరఖాస్తుదారులు గది బయట భారీగా క్యూ కట్టారు.

➡ గ్రీవెన్స్‌కు 20 ఫిర్యాదులు

కేఎంసీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు 20 ఫిర్యాదులు అందాయి. రెవెన్యూ సమస్యలపై 15 మంది, టౌన్ ప్లానింగ్ విభాగ సమస్యలపై ముగ్గురు, ఇంజనీరింగ్ విభాగ సమస్యలపై ఇద్దరు ఫిర్యాదులు అందజేశారు. అసిస్టెంట్ కమిషనర్ అహ్మద్ షఫీ ఉల్లా ఫిర్యాదులను పరిశీలించి ఆయా విభాగాల అధికారులకు అందజేశారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అధికారులు

రెవెన్యూ విభాగానికి సంబంధించి ఇంటి నంబర్లు, మ్యుటేషన్లకు దరఖాస్తులు ఎక్కువగా రావడంతో వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వో జి.శ్రీనివాస్, ఏవో కె.శివలింగం, ఏసీపీ వసుందర, శానిటేషన్ సూపర్‌వైజర్ సాంబయ్య, ఏఎస్‌వో లింగయ్య, ఏఈఈ యాకూబ్ పాల్గొన్నారు.

➡ కార్మికులకు వేతనాలు ఇప్పించరా..?

కాంట్రాక్టర్ వద్ద పనిచేసిన పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు ఎందుకు ఇప్పించడంలేదని ఓ కార్పొరేటర్ అధికారులను ప్రశ్నించారు. కేఎంసీలో అసిస్టెంట్ కమిషనర్ వద్ద కార్మికులకు వేతనాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, నెలల తరబడి వేతనాలు చెల్లించకుండా కాంట్రాక్టర్ పెండింగ్‌లో పెట్టారని, ప్రశ్నిస్తే అధికారులు బిల్లులు చెల్లించడం లేదంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్‌కు కార్మికుల వేతనాలకు సంబంధించిన బిల్లుల చెక్కులను అందజేశామని అధికారులు కార్పొరేటర్‌కు వివరించారు.

➡ పనిచేయని బయోమెట్రిక్..



బయోమెట్రిక్ మిషన్ల వద్ద వేచి ఉన్న ఉద్యోగులు

కేఎంసీ కార్యాలయంలో రెగ్యులర్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, సిబ్బంది హాజరు నమోదుకు ఏర్పాటు చేసిన బయో–పేస్ రికార్డ్ హాజరు నమోదు మిషన్లు సక్రమంగా పని చేయడం లేదు. కొన్ని రోజులుగా మిషన్లు సక్రమంగా పనిచేయడం లేదని వీటిని పట్టించుకునేవారు లేకుండాపోయారని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. సోమవారం హాజరు నమోదుకు మిషన్ల వద్ద సిబ్బంది 10 నుంచి 20 నిమిషాలకు పైగా వేచి ఉన్నా పని చేయకపోవడంతో హాజరు నమోదు చేసుకోకుండానే తమ విభాగాలకు వెళ్లారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి మిషన్లు ఏర్పాటు చేసినా మూడునాళ్ల ముచ్చటగానే మారుతున్నాయనే విమర్శలు చేస్తున్నారు. కొందరు సిబ్బంది నాణ్యత లేని మిషన్లను తెప్పించి పెట్టిస్తున్నారన్న ఆరోపణలు చేశారు.

మండల సమాఖ్య కార్యవర్గం ఎన్నిక



ఎన్నిక అనంతరం మాట్లాడుతున్న నాగమణి

నేలకొండపల్లి: మదర్‌థెరిస్సా మండల సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక రసవత్తరంగా మారింది. డీపీఎం రాజారావు సమక్షంలో మండల సమాఖ్య ఎన్నికలు కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. మొత్తం 15 మంది కార్యవర్గసభ్యులు ఉండగా వీరిలో అధ్యక్ష పదవికి ఏడుగురు బరిలో నిలిచారు. వీరిలో పైనంపల్లికి చెందిన కుక్కల సంధ్య విజయం సాధించారు. అదే విధంగా ప్రధాన కార్యదర్శిగా కె.కరుణ, కోశాధికారిగా కొడిరెక్క కవిత ఉపాధ్యాక్షురాలుగా విజయ, ఉప కార్యదర్శిగా పుసులూరి శారద ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీని సమాఖ్య ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పారాలీగల్ వాలంటీర్ కొలిపాక నాగమణి మాట్లాడుతూ.. మత్తు పదార్థాలు, డ్రగ్స్ నివారణకు సమాఖ్య కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం ఆర్.శ్రీనివాసరావు, సీసీ పెద్దపాక వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విక్రమ్‌రావు మృతిపై టీడబ్ల్యూజేఎఫ్ సంతాపం

ఖమ్మం సహకారనగర్: ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ అధ్యక్షుడు కోటంరాజు విక్రమ్‌రావు(82) మృతి జర్నలిస్టు సమాజానికి తీరని లోటని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ బాధ్యులు పేర్కొన్నారు. తెలుగు వ్యక్తి అయిన విక్రమ్‌రావు లక్నోలో సోమవారం మృతి చెందారని, ఆయన జర్నలిజంలో దేశవ్యాప్తంగా గుర్తింపు సాధించారని తెలిపారు. జర్నలిస్టుల హక్కుల కోసం నాలుగు దశాబ్దాలకు పోరాడారని, 1984 నుండి ఐఎఫ్‌డబ్ల్యూజేకు ఆరు సార్లు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారని గుర్తు చేశారు. దేశంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాటానికి మార్గదర్శకుడిగా నిలిచారన్నారు. ఈమేరకు విక్రమ్‌రావు మృతిపై ఓ ప్రకటనలో సంతాపం ప్రకటించిన టీడబ్ల్యూజేఎఫ్ బాధ్యులు ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.

కొవ్వొత్తుల ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న స్థానికులు

నేలకొండపల్లి: దేశ రక్షణకు అసువులు బాసిన అమరవీరులకు నివాళులర్పిస్తూ మండలంలోని బోదులబండలో సోమవారం ఆర్‌పీవీ ఫౌండర్ జాతీయ అధ్యక్షుడు సయ్యద్ సాదిక్ ఆలీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నజీరుద్దీన్, షేక్ సుభాని, అహ్మద్, షేక్ ఖాజా, జాకీర్, సదర్, షేక్ యాకోబ్‌మియా, తాజుద్దీన్, హమీద్, జమీర్, సుభానీ, ఉస్మాన్, మల్సూర్, సోందుమియా, జానీ, పాషా, ఖాజా , సుల్తాన్ పాల్గొన్నారు.

జీవకారుణ్యమే మేలంటూ..



ఖమ్మంవన్‌టౌన్: ఖమ్మం నగరానికి చెందిన ఏనుగుతల నరేష్ జీవకారుణ్యమే మేలంటూ వేసవిలో పక్షుల దాహార్తిని తీరుస్తున్నాడు. ఆదివారం అటవీశాఖ ఆధ్వర్యంలో 'ఏ బౌల్ ఆఫ్ వాటర్–సేవ్ వింగ్స్' అనే ట్యాగ్‌లైన్‌తో లకారం ట్యాంక్ బండ్ నుండి వెలుగుమట్ల అర్బన్‌పార్క్ వరకు ఔత్సాహికులతో సైకిల్ ర్యాలీ నిర్వహించి పక్షుల దాహార్తిని తీర్చాలని పిలుపునిచ్చారు. అటవీశాఖ ర్యాలీని స్ఫూర్తిగా తీసుకుని నరేష్ తన వ్యాపార సముదాయం ముందు నీటితొట్టిని నిర్మించి దాహార్తిని తీరుస్తున్నాడు.